మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొతవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :164 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 11-11-2024 పేజీలు :4 వెల : 2రూ


## మహారాష్ట్ర ఎన్నికల్లో లబ్ధి కోసమే కులగణన - కేటీఆర్



నమస్తే హైదరాబాద్ : బీసీల ఓట్ల కోసం కులగణన పేరుతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నాటకానికి తెరతీసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఏడాది కిందట కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ ప్రకటించిందని.. కానీ ఇప్పటివరకు అందులో ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ఆరోపించారు. వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని మండిపడ్డారు. కులగణన విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని.. అసలు ఈ సర్వే ఎందుకు చేస్తున్నారో ఎవరికీ స్పష్టత లేదని ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే సర్వే చేపట్టారని ఆరోపించారు. ఏం సాధించిందని కాంగ్రెస్ ప్రభుత్వం వారోత్సవాలు జరపాలనుకుంటోందని ప్రశ్నించారు కేటీఆర్. తాము కూడా కాంగ్రెస్ వైఫల్యాల వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. మరోవైపు మహారాష్ట్రకు డబ్బులు పంపించే పనిలో సీఎం రేవంత్ బిజీగా ఉన్నారని ఆరోపించారు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీమంత్రి హరీష్‌రావు. రుణమాఫీపై మహారాష్ట్రలో సీఎం రేవంత్ చెప్పినవన్నీ అబద్దాలే అని.. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు గ్యారేజ్‌కు పోయాయని విమర్శించారు. రోడ్ల మీదున్న వడ్ల కుప్పలే.. రేవంత్ రెడ్డి అసమర్ధ పాలనకు నిదర్శనమన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసే దాకా తాము కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని.. వారి బెదిరింపులకు భయపడేది లేదని బీఆర్ఎస్ నేతలు మరోసారి స్పష్టం చేశారు.

## నా శరీరంలో బుల్లెట్ అలాగే ఉంది.



నమస్తే హైదరాబాద్ : మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది.. అధికార మహాయుతి కూటమి వర్సెస్ మహా వికాస్ అఘాడి మధ్య ప్రచారం హోరాహోరీగా కొనసాగుతోంది. ఈ ఎన్నికల్లో ఎంఐఎం కూడా పలు స్థానాల్లో పోటీచేస్తోంది.. ఎంఐఎం అభ్యర్థుల తరఫున మజ్లీస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భావోద్వేగానికి గురయ్యారు మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ. అనారోగ్యం వెంటాడుతున్నప్పటికి , ప్రాణాలను పణంగా పెట్టి ఎన్నికల ప్రచారం చేస్తునట్టు చెప్పారు అక్బర్. కిడ్నీలు పనిచేయడం లేదని, చేయి కూడా పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన శరీరంలో ఇంకా బుల్లెట్ ఉందన్నారు. ఎక్కువ మాట్లాడవద్దని, ప్రయాణాలు చేయవద్దని డాక్టర్లు సూచించారన్నారు. ఎక్కువ ప్రయాణాలు చేస్తే పేగులు చీలిపోతాయన్నారని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో పోలీసుల తీరుపై అక్బరుద్దీన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు అధికార పార్టీ కార్యకర్తల్లా పని చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సభలో ఏం మాట్లాడాలో పోలీసులే చెబుతున్నారని అన్నారు. నోటీసులు కూడా ఇచ్చారని అన్నారు. నుదుటిపై బొట్టు పెట్టుకున్న వాళ్లకు ఉండే హక్కులే తలపై టోపీ పెట్టుకున్నవాళ్లకు ఉంటాయంటూ అక్బరుద్దీన్ పేర్కొన్నారు.

## త్వరలోనే పంచాయతీ ఎన్నికలు..




నమస్తే హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ డిసెంబర్ నెలలోనే సర్పంచ్ ఎన్నికలకు ముహూర్తం ఫిక్స్ చేసినట్లు మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. వచ్చే సంక్రాంతి నాటికి గ్రామాలకు కొత్త సర్పంచ్ లు వస్తారని మీడియా చిట్ చాట్ లో వెల్లడించారు.. తెలంగాణలో ఈ ఏడాది ఫిబ్రవరితో సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. దీంతో ప్రభుత్వం స్పెషల్ ఆఫర్లను నియమించింది. దీంతో వారి ఆధ్వర్యంలోనే పల్లెల పాలన కొనసాగుతోంది. అయితే.. సర్పంచ్ ల పదవీకాలం ముగిసిన కొన్ని రోజులకే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావించింది. గత రిజర్వేషన్లనే కొనసాగించాలని నిర్ణయించింది. అయితే.. ఎన్నికలు ఆలస్యం అయి స్థానికసంకు పాలకవర్గాలు లేకపోతే.. కేంద్రం నుంచి రావాల్సిన నిధులకు ఆటంకం ఏర్పడుతుందని ప్రభుత్వం భావించింది. అయితే.. పాత రిజర్వేషన్లతో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తే బీసీలు నష్టపోతారని ఆయా సంఘాల నేతలు ఆందోళనలు చేపట్టారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కులగణన నిర్వహించిన తర్వాతే పంచాయతీ ఎన్నికలు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. దీంతో ప్రభుత్వం నిర్ణయం మార్చుకుంది.

## ఇదిగో కైలాస పర్వతం..!



నమస్తే హైదరాబాద్ : ఆనంద్ మహీంద్రా సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటారు. అతను తన సందేశాత్మక పోస్టలతో ప్రజల్ని ఎప్పటికప్పుడు ప్రేరేపించడానికి పని చేస్తారు. ఈసారి ఆనంద్ మహీంద్రా కైలాస పర్వతానికి సంబంధించిన వీడియోను పోస్ట్ చేశారు. 6638 మీటర్లు అంటే దాదాపు 21 వేల 778 అడుగుల ఎత్తు ఉన్న కైలాస పర్వతం వీడియోను పోస్ట్ చేశారు. ఇది చూసిన ఇంటర్నెట్ యూజర్లు కూడా కామెంట్ సెక్షన్‌లో ఘాటైన రియాక్షన్స్ ఇస్తున్నారు.లో ఆనంద్ మహీంద్రా పోస్ట్ చేసిన వీడియోలో కైలాష్ పర్వత దృశ్యాన్ని చూడవచ్చు. ఈ కైలాస పర్వతం అద్భుతమైన దృశ్యం అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ ప్రదేశం హిందూ, బౌద్ధ, జైన వంటి అన్ని మతాలకు గౌరవనీయమైన ప్రదేశం. ఈ క్లిప్‌లో, గంభీరమైన, మంచుతో కప్పబడిన శిఖరం ఆకాశానికి వ్యతిరేకంగా నిలబడి కనిపిస్తుంది. ఇది అన్ని వైపుల మేఘాలతో కప్పబడి ఉంది. 21 వేల అడుగుల కంటే ఎక్కువ ఎత్తు ఉన్న ఈ పర్వతం ఉదయం, సాయంత్రం ఎంతో అందంగా కనిపిస్తుంది. ఎత్తైన ప్రదేశం కారణంగా ఇది పూర్తిగా మేఘాలతో కప్పబడి ఉన్నట్టుగా కనిపిస్తుంది.

## కులగణనపై ఎవరి లెక్కలు వారివే.



నమస్తే హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే కొనసాగుతోంది. ఈ కులగణన సర్వేలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమాచారాన్ని సమగ్రంగా సేకరిస్తున్నారు. 56 ప్రధాన, 19 అనుబంధ ప్రశ్నలతో కలిపి మొత్తం 75 ప్రశ్నలతో సర్వేలో సమగ్ర సమాచారాన్ని తీసుకుంటున్నారు అధికారులు. అయితే.. తెలంగాణలో జరుగుతున్న కులగణన సర్వే ఇప్పుడు దేశవ్యాప్తంగా కాక రేపుతోంది. కులగణన విషయంలో ప్రధాని మోదీ, ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మధ్య పొలిటికల్ ఫైట్ నడుస్తోంది. ప్రధానంగా.. తెలంగాణ కులగణనను కాంగ్రెస్ ఘనతగా చెప్పే ప్రయత్నం చేస్తున్నారు రాహుల్. కులగణనను కేంద్రం దేశమంతా అమలు చేయాలనే డిమాండ్‌ను తెరపైకి తెస్తున్నారు. ఈ క్రమంలోనే.. జార?ండ్ ఎన్నికల ప్రచారంలో రాహుల్‌గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివాసీలు, ఓబీసీలకు కులగణనతోనే న్యాయం జరుగతుందని స్పష్టం చేశారు. కులగణనను మోదీ అడ్డుకోలేరని, పార్లమెంట్ తప్పకుండా ఆమోదిస్తుందన్నారు రాహుల్‌గాంధీ. అంతకుముందు.. తెలంగాణ కులగణన సర్వేపై రాహుల్‌గాంధీ ఆసక్తికర ట్వీట్ కూడా చేశారు. టీవీ9 వీడియోను షేర్ చేసిన రాహుల్.. ప్రధాని మోదీజీ తెలంగాణలో కులగణన మొదలైందంటూ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. దేశంలో సమగ్ర కులగణన చేపట్టడం బీజేపీకి ఇష్టం లేదని ఆరోపించారు. దేశవ్యాప్తంగా జరగబోయే కులగణనను మీరు ఆపలేరన్నారు. ఈ పార్లమెంట్‌లోనే కులగణన బిల్లును ఆమోదించి.. రిజర్వేషన్లపై 50శాతం గోడను బద్దలు కొడతామని ట్వీట్‌లో పేర్కొన్నారు రాహుల్‌గాంధీ.

ప్రధాని మోదీ కౌంటర్..

ఇక.. కులగణన విషయంలో రాహుల్‌గాంధీ చేస్తున్న కామెంట్స్‌కు ప్రధాని మోదీ కౌంటర్ ఇచ్చారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన.. ఈ దేశానికి పదేళ్లుగా ఒక ఓబీసీ ప్రధాని సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. అయితే.. ఒక ఓబీసీ.. ప్రధానిగా ఉండటాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతుందని మోదీ ఆరోపించారు. రాజకీయ లబ్ది కోసం ఓబీసీ సమైక్యతను కాంగ్రెస్ దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తుందని.. ఓబీసీలను చిన్నచిన్న కులాలుగా విభజించాలని కుట్ర చేస్తుందని మండిపడ్డారు ప్రధాని మోదీ.. కాంగ్రెస్ హామీలను నమ్మొద్దని.. కులాల పేరుతో రాజకీయాలు చేస్తుందంటూ కౌంటర్ ఇచ్చారు. మొత్తంగా.. కులగణన విషయంలో కాంగ్రెస్– బీజేపీ నేతలు ఎవరి లెక్కలు వారు చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. కులగణనను కాంగ్రెస్ ఘనతగా రాహుల్ చెప్తుంటే.. ఓబీసీలో కాంగ్రెస్ పార్టీ చిచ్చు పెడుతోందని ప్రధాని మోదీ పరోక్షంగా కౌంటర్లు ఇస్తున్నారు. ఏదేమైనా.. తెలంగాణలో జరుగుతున్న కులగణన సర్వే.. దేశవ్యాప్తంగా పొలిటికల్ ఫైట్‌కు దారితీస్తోంది.

## హిందూ ఆలయాలపై వరుస దాడులు.

నమస్తే హైదరాబాద్ : శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో వారం రోజుల వ్యవధిలో వరుసగా మూడు దేవాలయాలపై దాడులు జరగడం తీవ్రం కలకలం రేపుతోంది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయం దాడి ఘటన మరవకముందే కొద్ది రోజులు వివిధలోని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కాలనీలో మరో దాడి జరిగింది. ఈ కాలనీలో ఉన్న హనుమాన్ దేవాలయంలోని నవగ్రహాల విగ్రహాల ధ్వంసం జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు నవగ్రహాల విగ్రహాలను కిందపడేసి విరగ్గొట్టారు. ఉదయం ఆలయంలో పూజ చేయడానికి వచ్చిన పూజారి విరిగిన విగ్రహాలను చూసి పోలీసులకు, స్థానికులకు సమాచారం అందించాడు. అనంతరం స్థానికులు

2లో

# హిందూ ఆలయాలపై వరుస దాడులు.

అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో స్థానికులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆలయాలపై దాడులు జరగకుండా చంయితే ఈ ఘటన జరిగిన నాలుగు రోజుల వ్యవధిలోనే శంషాబాద్ బెంగళూరు హైవే మీద ఉన్న కట్టమైసమ్మ ఆలయంలో మరో సంఘటన చోటు చేసుకుంది. ఆలయం ఎదురుగా ఉన్నటువంటి త్రిశూలాన్ని ఓ వ్యక్తి విరగొట్టాడు. అది గమనించిన స్థానికులు యువకుడిని పట్టుకుని చితక్కొట్టారు. ఎవరు అని ప్రశ్నించగా అమ్మ విరగొట్టమంది అంటూ వింత సమాధానాలు చెప్పాడు. దీంతో స్థానికులు ఆ వ్యక్తిని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన జరిగన ఒక్క రోజు తర్వాత జుక్కల్ గ్రామంలో పోచమ్మ దేవాలయంలో మరొక ఘటన చోటు చేసుకుంది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్

దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండలం,కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బిల్లా యాకూబ్ రెడ్డి-లక్ష్మీ దంపతుల కూతురు వివాహం పెద్ద అంబర్ పేట లోని తార కన్వెన్షన్ హాల్ లో జరుగగా ఆ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. కామారెడ్డి గూడెం మాజీ ఎంపీటీసీ మహ్మద్ జాకీర్. హుస్సేన్,బిల్లా రామిరెడ్డి, ఓడపెల్లి పూర్ణచందర్,మురళి, పులిపంపుల సురేష్,తుడిమిల్ల మహేంద్ర చారి,నా రెడ్డి నరసింహారెడ్డి,మరాటి స్వామి,శ్రీనివాస్ రెడ్డి,రత్నాకర్ రెడ్డి,ఎల్లబోయిన గిరి యాదవ్, మెలుగూరి



సోమ నరసయ్య,రాఘవులు,మల్లేష్, భాస్కర్,తదితరులున్నారు.

# కేటీఆర్ కు ఘనంగా స్వాగతం పలికిన బిఆర్ఎస్ శ్రేణులు



కాజీపేట్ నవంబర్ 10 నమస్తే హైదరాబాద్

మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు బాపూజీనగర్ చౌరస్తాలో బి ఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికినారు అనంతరం ద్విచక్ర వాహనాలపై బైక్ ర్యాలీతో బాబుజి నగర్ సెంటర్ కాజీపేట్ చౌరస్తా ఫాతిమా నగర్ చౌరస్తా వడ్డేపల్లి చౌరస్తా మీదుగా హనంకొండ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ సందర్భంగా వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు హనుమకొండ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ దాస్యం వినయ్ భాస్కర్ స్వాగతం పలికి ఈ ర్యాలీని ప్రారంభించినారు ఇంకా ఈ కార్యక్రమంలో%దీ=ా% పార్టీ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బేట శ్రీనివాస్ %వీణ% ఆఫ్జాల్ సుంచు కృష్ణ పాలడుగుల శివ సుంచు అశోక్ దువ్వ కనుకరాజు బేధారకోట రంజిత్ కొండ్ర శంకర్ మర్యాల కృష్ణ బరిగేలా వినయ్ మతిన్ సుంచు రఘురం బొల్లె కుమార్ కుమ్మరి రాజ్ కుమార్ గబ్బేట కరుణ్ %ఎం% సోని %ం౨% మహుముద్ పిట్టలా కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# కానిస్టేబుల్ చిత్తలూరి హరీష్ కుటుంబానికి ఆర్థిక సహాయం



నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 10 ) అబ్దుల్లాపూర్ మెట్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న నాగారం మండల%శీ% పసునూరు గ్రామానికి చెందిన చిత్తలూరి హరీష్ కొద్దిరోజుల క్రితం గుండెపోటుతో మరణించడంతో ఆదివారం సూర్యాపేటలోని పోలీస్ జిల్లా కార్యాలయంలో 2012 బ్యాచ్ కి చెందిన కానిస్టేబుల్ బృందం తమ వంతు సహాయంగా హరీష్ భార్య అయిన ప్రియాంకకు 2,55,500 నగదును అందజేశారు . హరీష్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో 2012 కానిస్టేబుల్ బృందం పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జోన్ పర్యటించిన...మానిటరింగ్ అధికారి మయాంక్ మిట్టల్, జెడ్ సి ఉపేందర్ రెడ్డి

నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్) సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వేలో భాగంగా ఆదివారం శేర్లింగంపల్లి జోన్లో వివిధ ప్రాంతాల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో కుటుంబాల వారీగా వివరాల సేకరణకు సుపర్వైసర్లు, ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఎన్యూమరేటర్ బ్లాక్ లలో సర్వే కొనసాగిస్తున్నారు. జోన్ పరిధి లోని నల్లగండ్ల, డోన్స్ కాలనీ, చందానగర్,శాంతినగర్ ప్రాంతాలలో మానిటరింగ్ ఆఫీసర్ మయాంక్ మిట్టల్ ఐఏఎస్ , సర్కిల్ డిప్యూటీ కమీషనర్ పి. మోహన్ రెడ్డి, ముకుంద రెడ్డి ,ఇతర ఆఫీస్ సిబ్బంది పర్యటించారు అలాగే మానిటరింగ్ ఆఫీసర్ మయాంక్ మిట్టల్ , సూపర్వైజర్స్ ఎన్యూమరేటర్ బ్లాక్ లను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా మానిటరింగ్ ఆఫీసర్ మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ.. ఈ కుటుంబ సర్వేలో భాగంగా ప్రతి ఎన్యుమరెటర్ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కులము వివరములు జాగ్రత్తగా మార్గదర్శక పుస్తకంలో సూచించిన ప్రకారం పొరపాట్లు లేకుండా నవోదు చేయాలని ఆదేశించడం జరిగింది.అనంతరం జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి రోజు సంబధిత నాలుగు వార్డుల ఇంచార్జిలు, సుపర్వైసర్లు పది శాతం ఎన్యూమరేటర్ల నమోదును



క్షేత్ర స్థాయిలో తనిఖీ లు నిర్వహించి ఎన్యుమరేటర్లకు తగు మార్గదర్శకత్వం చేయాలని ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, కాలనీ సంఘాలు మొదలైన వారు సర్వే సిబ్బందికి సహకరించి సమాచారం ఇవ్వాలని జోనల్ కమీషనర్ ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు, ముకుంద రెడ్డి , మోహన్ రెడ్డి , ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉష, ఇతర అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన బండి రమేష్





కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్): కూకట్పల్లి నియోజక వర్గం లోని వివిధ డివిజన్ లకు చెందిన 8 మంది 1) సతీష్ రెడ్డి- అల్లాపూర్ ,2)బి నేహా- కేపిహెచ్బి, 3) అబ్దుల్ సత్తార్- ఓల్డ్ బోయిన్పల్లి, 4) సూరజ్- మూసాపేట్, 5) జరీనా బేగం- ఓల్డ్ బోయిన్పల్లి, 6) ప్రవీణ్ కుమార్- మూసాపేట్, 7) బి లక్ష్మీ- బేగంపేట్ ,8)ఖదీర్ హుస్సేన్- ఓల్డ్ బోయిన్పల్లి, కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు 4, లక్షల 32,000 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బాలనగర్ కార్యాలయం లో నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆశా జ్యోతిలా ఉపయోగపడుతుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య ,ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి ,అస్లాం, సునీల్ యాదవ్, రంగారావు, తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వాముల ఐక్యవేదిక సమావేశం

పోచారం నవంబర్ 10 (నమస్తే హైదరాబాద్)

డ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామం గ్రామంలో శ్రీ బాలాజీ వెంకటేశ్వర ఆలయంలో ఉదారి దర్శన్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల ఐక్యవేదిక సమావేశం నిర్వహించడం జరిగింది, ముఖ్య అతిథిగా వి హెచ్ పీ జాతీయ అధికార ప్రతినిధి రవినూతుల శశిధర్ పాల్గొన్నారు.



ఈ సమావేశ అజెండా శబరిమలలో మన తెలుగు రాష్ట్ర ప్రజలకు జరిగే అన్యాయం వెహికల్ పార్కింగ్ కేటాయించక పోవడం అంశాలపై చర్చించడం



జరిగింది. ఈ సందర్భంగా స్వాములు అందరూ మాట్లాడుతూ శబరిమల లో ఎదురయ్యే అవరోధాలను మన ఐక్య వేదిక ద్వారా పరిష్కరించాలని, పరిష్కరించే విధంగా చేయాలని అన్నారు.స్వాములు అందరూ కలిసి శబరిమల లో ఏర్పడే అవరోధాలను ఐక్యవేదిక ముందుకు తీసుకువచ్చిన యెడల వాటిని పరిష్కరించడానికి మన రాష్ట్ర మంత్రివర్యులు నుంచి కేరళ రాష్ట్రానికి వినతిపత్రం పంపే విధంగా చూస్తామన్నారుఈ కార్యక్రమానికి జేఏసీ సెక్రెటరీ జెసి, అధ్యక్షుడు ప్రేమ్ గాంధీ, గురుస్వామి రాధాకృష్ణ, గురుస్వామి విజయ్ , గురుస్వామి కట్ట అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో ఇంటింటి సర్వే ను పరిశీలించిన ఎంపీడీఓ కె మారయ్య

నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 10) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా నాగారం గ్రామంలో జరుగుతున్న ఇంటింటి సర్వేను ఎంపీడీవో కే.మారయ్య ఆదివారం పరిశీలించారు. ఈరోజు మండలంలోని అన్ని గ్రామాలలో సామాజిక సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కే మారయ్య మాట్లాడుతూ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని, ప్రజల నుండి సేకరించిన వివరాలు గోప్యంగా ఉంచాలని ఎన్యూమరేటర్లకు సూచించారు. సర్వే చేసే అధికారులకు ప్రజలు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్స్ చంద్రశేఖర్,చిప్పలపల్లి మల్లయ్య పాల్గొన్నారు.



# విజయవంతం అయిన “మాదిగ ఆత్మీయ సమ్మేళనం ....



నమస్తే హైదరాబాద్ : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం భువనగిరి పట్టణంలో ఎస్వీ గార్డెన్లో ఏర్పాటుచేసిన మాదిగ ఆత్మీయుల సమ్మేళన కార్యక్రమానికి నాగరం అంజయ్య గారి అధ్యక్షతన జరిగిన సమ్మేళన కార్యక్రమం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నర్సింహులు కాంగ్రెస్ పార్టీ మాదిగ శాసనసభ్యులు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తుంగతుర్తి శాసనసభ్యులు మండల సామెల్ ప్రొఫెసర్ ముత్తయ్య గారు మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో మొట్టమొదటి సారిగా నిర్వహిస్తున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనం డిఎస్పి మాజీ రాష్ట్ర కార్యదర్శి బట్టు రామచంద్రయ్య గారు మాదిగ జాతి కోసం ఐక్యత కోసం రాజకీయాలతో మితం లేకుండా ఉద్యోగ సంఘాలు డాక్టర్లు లాయర్లు ప్రజా ప్రజా ఉద్యమకారులు ఏకకంఠంతో పెద్ద ఎత్తున జాతి యొక్క ఆసక్తిని ప్రదర్శించి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ సాధించుకొనుటకు ఐక్యతతో అందరం కలిసి కృషి చేయాలని వక్తలు ఉద్యమకారులకు హాజరైన ప్రతినిధులకు విజ్ఞప్తి చేసి పెద్ద ఎత్తున పెద్ద ఎత్తున నల్గొండలో జరిగే సభ విజయవంతం చేయుటకు లక్ష మంది మాదిగ జనాన్ని సమీకరించి సమీకరించుటకు ఇక్కడ వచ్చిన ప్రతినిధులు అంతా ప్రతినగోని విజయవంతం చేయాలని వక్తలు మాట్లాడినారు సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి ఉన్నతమైనటువంటి తీర్పును స్వాగతిస్తూ జాతి ఐక్యత కోసం ప్రతి ఒక్క మాదిగ బిడ్డ జమించాలి వర్గీకరణ సాధించుకునే అంతవరకు పోరాటం చేయాల్సిన అవసరం కూడా ప్రతి ఒక్క మాటపై ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బర్రె జహంగీర్ వేముల అశోక్ సుదర్శన్ నల్ల కృష్ణ దుబ్బ రామకృష్ణ ఇటుకల దేవేందర్ కోళ్ల జాంగిర్ కనుకుంట్ల కోటేష్ సిరిపంగ సుభాష్ కాంచనపల్లి నర్సింగరావు జనగాం పాండు సిరిపంగ శివలింగం పాశం విటల్ బర్రె ప్రమీల బహుజన నాయకుడు వీరస్వామి వీరపాక నరసింహ పటియాల ప్రదీప్ చిలుక మరి గణేష్ బండారు రఘువర్ధన్ నల్ల చంద్ర స్వామి మంద శంకర్ నరేందర్ కొండేటి మల్లయ్ కొల్లూరు హరీష్ బండారు శివశంకర్ సిల్వర్ మధు కందుల శంకర్ మాటూరు ఆంజనేయులు దర్గాయి హరిప్రసాద్ దండు నరేష్ జాలిగం విగ్నేష్ దర్గాయి గణేష్ గ్యాస్ చిన్న లు తదితరులు పాల్గొన్నారు

# అడుగడుగునాది మూసీ నది పునర్జీవ పనులను అడ్డుకుంటూ...

## ప్రజలను రెచ్చగొడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూన్న కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు ...కూర వెంకటేష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు

భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బి రహదారి బంగ్లా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ గారి అధ్యక్షతన నిర్వహించిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కళ్ళు తాగిన కోతి మాదిరిగా మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి గారు మోసే నది పునర్జీవ మూసీ నది పునర్జీవ సుందరికరుణ చేస్తాను అని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టకపోయినా రంగారెడ్డి హైదరాబాద్ నల్లగొండ జిల్లాల ప్రజలు మూసీ నది వల్ల పడుతున్న ఇబ్బందులు తొలగించాలని సద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా అంగు ఆర్భాటాలకు పోకుండా వలిగొండ మండలం సంగెం భీమలింగం కత్వ వద్ద ప్రజల సమక్షంలో ప్రత్యక్షంగా మూసీ నదిని పరిశీలిస్తు ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకుంటూ ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు స్థానిక శాసనసభ్యులకు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గార్లు మాట్లాడిన వాస్తవాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేక అడుగడుగునాది మూసీ నది పునర్జీవ పనులను అడ్డుకుంటూ ప్రజలను రెచ్చగొడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు చేస్తున్న అరాచకాలను ప్రజలకు తెలియజేస్తుంటే స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు



వాళ్ల స్థాయిని మించి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం దగ్గర మెప్పు పొందడం కొరకు స్థాయిని మించి మాట్లాడుతున్న నాయకులు వార్డు మెంబర్ కి ఎక్కువ సర్పంచ్ తక్కువ మీరు మాట్లాడుతున్న తీరును మీ సొంత పార్టీ నాయకులే మిమ్మల్ని విమర్శిస్తున్నారు కుంభం అనిల్ కుమార్ కుమార్ రెడ్డి గారు ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజా సమస్యలను పరిష్కరించుకుంటూ గత ప్రభుత్వ మాజీ ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో ఇష్టం వచ్చినట్లుగా అనేక దొంగ హామీ ఇచ్చి కుల సంఘాలకు భవనాలు కట్టిస్తాను అన్ని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి ఓడిపోయిన తర్వాత ఒక్కరోజు ప్రజల మధ్యలోకి రాకుండా ఒక దొంగ మాదిరిగా దాచుకొని తిరుగుతున్న పైల్ల శేఖర్ రెడ్డి కాంట్రాక్టర్ మోసం చేస్తే వాళ్ళతో మందస్తుగా పనులు ప్రారంభించి మధ్యలో విడిచిపెట్టి వదిలి వెళ్ళిపోయినప్పుడు పనులను ఒక్కొక్కటి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు చేపిస్తుంటే బిఆర్ఎస్ పార్టీ నాయకులు జీర్ణించుకోక నోటికి ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరు మీ బండారం బయటపెడతామని అన్నారు

# జెప్టోలో ఫుడ్ ఆర్డర్ పెట్టడమే పాపం అయింది..

హైదరాబాద్‌కు చెందిన 38 ఏళ్ల గృహిణి జెప్టో యాప్‌లో ఫుడ్ ఆర్డర్ చేసింది. ఆ తర్వాత ఆమెకు తాను జెప్టో ఉద్యోగినని ఓ వ్యక్తి నుంచి వాట్సాప్ మెసేజ్ వచ్చింది. అనంతరం బాధితురాలికి ఆ స్కామర్ నుంచి కాల్ వచ్చింది. అతను ఖాతా నుంచి డెబిట్ చేయబడిందో లేదో ఒక్కసారి తనిఖీ చేయమని ఆమెకు చెప్పాడు. ధృవీకరణ కోసం ఆమెకు ఓ లింక్‌ను పంపించాడు. బాధితురాలిని తన స్క్రీన్‌ను షేర్ చేయమని అడిగాడు. అతడు ఆమెకు ఏపీకే లింక్‌ను కూడా పంపాడు. బాధితురాలు లింక్‌ను తెరిచి, ఆమె డేటాను అప్‌లోడ్ చేసి, అభ్యర్థించిన సమాచారాన్ని మొత్తం పూరించింది. బాధితురాలు ఎలాంటి ఓటీపీ లేదా కార్డ్ వివరాలను పంచుకోలేదు.అయితే, వీడియో కాల్ సమయంలో స్కామర్ ఆమె ఫోన్‌ను హ్యాక్ చేశాడు. బాధితురాలు తన క్రెడిట్ కార్డ్ వివరాలను పంచుకున్నప్పుడు, ఆమె వెంటనే కస్టమర్ కేర్‌కు కాల్ చేసి, సమస్యను వివరించి, తన బ్యాంక్ లావాదేవీలను బ్లాక్ చేసింది. ఆమె త్వరితగతిన చర్యలు తీసుకున్నప్పటికీ, ఆమె ఖాతా నుంచి రూ.1,44,998 డెబిట్ అయింది. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని బాధితురాలు సైబర్ పోలీసులను కోరింది. సీబీఐ,ఆర్బీఐ, ఈడీ, కస్టమ్స్, న్యాయమూర్తులు, సైబర్ క్రైమ్ పోలీసులు, నార్కోటిక్స్, బీఎస్ఎన్ఎల్, ట్రాయ్ మొదలైన వాటికి సంబంధించిన ఏవైనా బెదిరింపు వీడియో కాల్స్ వస్తే భయపడవద్దని హైదరాబాద్ సైబర్ పోలీసులు కోరారు. మోసానికి గురైతే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిల్లా లక్ష్మీ యాకుబ్ రెడ్డి దంపతుల కుమార్తె అఖిల రెడ్డి వివాహం హైదరాబాదులో పెద్ద అంబర్పేట్ తార ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా వివాహం జరిగింది. ఈ వాహానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి : కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్) చందానగర్ డివిజన్ వేముకుంటలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి కుటుంబ వివరాలను శేరిలింగంపల్లి అబ్జర్వర్ మియంక్ మిట్టల్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, డిసి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్యునరేటర్ కుటుంబ సర్వే వివరాలను సెకరించారు..ఈ సందర్భంగా చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలకు సమగ్ర కుటుంబ సర్వే ఎంతగానో దోహదం చేస్తుందన్నారు..ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు..ఈ సర్వే వలన నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని అర్హులైన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. .ప్రజలందరూ సామాజిక కుటుంబ సర్వేకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ మోహన్ రెడ్డి, ఎయంసి కృష్ణ అధికారులు పాల్గొన్నారు.

# 187వ అంబేద్కర్ నిత్య పూలమాల కార్యక్రమానికి తోక సంధ్య



మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంబేత్కర్ కూడలి వద్ద ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 187వ వారం నిత్య పూలమాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తోక సంధ్య (న్యాయవాది, రంగారెడ్డి జిల్లా) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

సంధ్య మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు, అంబేద్కర్ కోసం చేసే ప్రతి కార్యక్రమం లో నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మేకల దాసు(అంబేద్కర్ యువజన సంఘం), కె.నర్సింగ్ రావు, బండారి రాందాస్ (అంబేద్కర్ యువజన సంఘం, ఇడబ్ల్యూఎస్ కాలనీ), తోక బాలయ్య, ఎమ్.ఎ.రెహమాన్, ఇ. శ్రీనివాస్(ప్రధాన కార్యదర్శి, అంబేద్కర్ యువజన సంఘం, ఘట్కేసర్), కె.సత్యం, మీసాల రాజేష్ కుమార్ (అధ్యక్షులు, ఈజ్ సి సెల్, బి దార్ ఎస్ పార్టీ, పోచారం మున్సిపాలిటీ), తోక మల్లేష్, ఈ.జగదీష్, టి.శ్రీరామ్, జి.నరేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## వాసి వాడి తస్సాదియ్యా..



ఒకప్పటి టాలీవుడ్ లవర్ బాయ్ సిద్ధార్థ్ కెరియర్ లో వన్ ఆఫ్ ది బెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ మూవీ నువ్వొస్తానంటే నేనొద్దంటానా. ఈ సినిమాకు ఇప్పటికీ సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఇక ఈ మూవీలోని సాంగ్స్ గురించి అయితే చెప్పక్కర్లేదనుకోండి. ప్రముఖ కొరియోగ్రాఫర్ ప్రభుదేవా మొదటిసారి దర్శకుడిగా మారి రూపొందించిన ఈ అందమైన ప్రేమకథ చిత్రానికి అప్పట్లో మంచి రెస్పాన్స్ వచ్చింది. నువ్వొస్తానంటే నేనొద్దంటానా.. ఈ పేరు చెబితే ఇప్పటికీ జనాలకు సిద్ధార్థ్, త్రిష అందమైన జోడి గుర్తుకు వస్తుంది. ఇందులో సిద్ధార్థ్ హీరోగా, త్రిష హీరోయిన్ గా నటించింది. అలాగే ఇందులో త్రిష అన్నయ్య పాత్రలో నటుడు శ్రీహరి అద్భుతంగా నటించారు. 2005లో ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. సుమంత్ ఆర్ట్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మించిన ఈ సినిమాలోని అన్నీ సీన్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అంతేకాకుండా తెలుగులోనే సూపర్ హిట్ అయిన ఈ సినిమాను అత్యధిక భాషల్లో రీమేక్ చేశారు. అలా సరికొత్త రికార్డ్ సృష్టించింది ఈ మూవీ. తొమ్మిది భాషల్లోకి నువ్వొస్తానంటే నేనొద్దంటానా సినిమాకు రీమేక్ చేశారు మేకర్స్. ఈ మూవీలో ప్రతి ఒక్కరి పాత్ర చాలా కీలకం. ప్రకాష్ రాజ్, తనికెళ్ళ భరణి, పరుచూరి గోపాలకృష్ణ, సునీల్ తమదైన నటనతో మెప్పించారు. ఇక ఈ సినిమాలో వీరితో పాటు చాలా మంది నటించి అడియన్స్ మనసు గెలుచుకున్నారు. ముఖ్యంగా ఈసినిమాలో స్పెషల్ అట్రాక్షన్ అయ్యింది నందిత జెన్నిఫర్. ఈ మూవీలో సిద్దార్థ్ ను ఇష్టపడే అమ్మాయిగా అతడిని ఎలాగైనా సొంతం చేసుకోవాలని ఆశపడే అమ్మాయిగా కనిపించింది నందిత జెన్నిఫర్. తెలుగులో ఇదే ఆమెకు మొదటి సినిమా. అలాగే చివరి మూవీ కూడా. నువ్వొస్తానంటే నేనోద్దంటానా తర్వాత మరో ప్రాజెక్ట్ చేయలేదు. కానీ ఈ సినిమాతోనే టాలీవుడ్ ఇండస్ట్రీలో చాలా ఫేమస్ అయ్యింది. తమిళంలో అనేక చిత్రాల్లో నటించిన నందిత.. కొన్ని స్పెషల్ సాంగ్స్ కూడా చేసింది. అలాగే బుల్లితెరపై పలు టీవీ షోలలో పాల్గొంది. 2007లో కాశీవిశ్వనాథ్ అనే వ్యక్తిని పెళ్లి చేసుకుంది నందిత. వీరికి ఇద్దరు పిల్లలు. ప్రస్తుతం నందిత జెన్నిఫర్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ నిత్యం ఫోటోస్ షేర్ చేస్తుంది. తాజాగా ఈ అమ్మడును చూసి ఆశ్చర్యపోతున్నారు ఫ్యాన్స్.



## మూత్రాన్ని బలవంతంగా ఆపుకుంటున్నారా..?



ఉరుకులు.. పరుగుల జీవిత.. చాలా మంది రోజువారీ పనిలో చాలా బిజీగా ఉంటారు.. మూత్ర విసర్జన చేయాలని అనిపించినప్పుడు కూడా.. కొందరు పనిమీద ధ్యాసతో మూత్రాన్ని బిగ పట్టుకుంటారు. సమయానికి మూత్రం పోయరు.. ఇలా సందర్భాల్లో మూత్రం వచ్చినా.. పోయకుండా చాలా సేపు అలానే ఉంటుంటారు.. ఈ అలవాటు మామూలుగా అనిపించవచ్చు.. కానీ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. మూత్రాన్ని బిగ పట్టుకుని కూర్చోవడం వల్ల అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వస్తాయి. మనం ఆహారం లేదా నీరు తీసుకుంటుంటాం.. దాని కారణంగా కిడ్నీలపై ఒత్తిడి పెరుగుతుంది. అందుకే సకాలంలో మన శరీరం మూత్రాన్ని సకాలంలో తొలగించడం చాలా ముఖ్యం.. ఎందుకంటే ఇది శరీరం నుంచి విషాన్ని తొలగిస్తుంది. అందుకే.. మూత్ర పిండాల విధిని మనం అడ్డుకోవడం వల్ల అంటే.. మూత్రాన్ని బిగపట్టి కూర్చొవడం వల్ల తీవ్రమైన సమస్యగా మారుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కిడ్నీలు ప్రమాదంలో పడతాయని.. పలు సమస్యలు వస్తాయని పేర్కొంటున్నారు.మూత్రాన్ని ఎక్కువసేపు ఆపడం వల్ల కలిగే నష్టాలు ఏమిటో తెలుసుకోండి..

%ఖు×% ప్రమాదం: మూత్రాన్ని పట్టుకుని కూర్చోవడం వల్ల యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ (%ఖు×%) వచ్చే ప్రమాదం పెరుగుతుంది. మూత్రాన్ని ఎక్కువసేపు పట్టుకోవడం వల్ల మూత్రాశయంలో బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది.. ఇది ఇన్ఫెక్షన్‌కు కారణమవుతుంది. తరచుగా యుటిఐల వల్ల కిడ్నీలు కూడా ప్రభావితమవుతాయి.

–శయ సామర్థ్యంపై ప్రభావం: మూత్రాన్ని పదే పదే ఆపడం వల్ల మూత్రాశయ కండరాలు బలహీనపడతాయి. దీని కారణంగా, దాని సామర్థ్యం క్రమంగా తగ్గడం ప్రారంభమవుతుంది.. దీని కారణంగా తరువాత మూత్రాశయం పూర్తిగా ఖాళీ అవ్వదు.. ఇది మూత్రవిసర్జన సమయంలో మంట %-% నొప్పిని కూడా కలిగిస్తుంది.మూత్రపిండాలపై ఒత్తిడి: మూత్రాన్ని బిగపట్టుకుని కూర్చోవడం వల్ల మూత్రపిండాలపై ఒత్తిడి పెరుగుతుంది.. ఇది మూత్రపిండాల పనితీరును ప్రభావితం చేస్తుంది. ఇలా ఎక్కువ సేపు చేయడం వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం కూడా ఉంది.

మూత్రాశయంలో వాపు: మూత్రాన్ని ఆపడం వల్ల మూత్రాశయంలో వాపు ఏర్పడుతుంది. ఇది మూత్రవిసర్జన సమయంలో నొప్పి, మంట %-% అసౌకర్యాన్ని కలిగిస్తుంది. కొన్ని తీవ్రమైన సందర్భాల్లో, మూత్రాశయంలోని ఇన్ఫెక్షన్, వాపు కూడా మూత్రపిండాలకు చేరి.. తీవ్రమైన సమస్యలకు దారితీస్తుంది.

మూత్ర విసర్జన %-% కిడ్నీలు ఆరోగ్యంగా ఉండటానికి చిట్కాలు

మూత్రవిసర్జన సంకేతాలు ఉంటే, దానిని ఆపకుండా వెంటనే బాత్రూమ్ కు వెళ్లండి.. పని మధ్య దీనికోసం సమయాన్ని వెచ్చించండి.. మీ మూత్రాశయంలో మూత్రాన్ని ఎక్కువసేపు ఉంచవద్దు. మీరు ఎక్కువ సేపు ప్రయాణం చేస్తుంటే, బాత్‌రూమ్ సౌకర్యాలు ఎక్కడ ఉన్నాయో ముందుగానే తెలుసుకోండి. ఇలా సరైన సమయంలో మూత్రం పోయడం మాత్రం మర్చిపోవద్దని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

మూత్రాన్ని ఆపే అలవాటు ఆరోగ్యానికి హానికరం. సమయానికి మూత్ర విసర్జన చేయడం ద్వారా, మీరు మూత్ర నాళాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడమే కాకుండా తీవ్రమైన సమస్యల నుండి కిడ్నీలను కాపాడుకోవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## ఎలోన్ మస్క్‌కు కలిసొచ్చిన ట్రంప్ గెలుపు.



డొనాల్డ్ ట్రంప్‌తో ప్రపంచంలోనే అత్యంత సంపన్న వ్యాపారవేత్త ఎలోన్ మస్క్ తన స్నేహం ఉపయోగకరంగా ఉంది. అమెరికా ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ గెలిచినప్పటి నుంచి ఎలోన్ మస్క్ సంపదలో విపరీతమైన పెరుగుదల ఉంది. ఎలాన్ మస్క్ సంపద 300 బిలియన్ డాలర్లు దాటింది. నవంబర్ 5 నుండి ఎలాన్ మస్క్ నికర విలువలో 50 బిలియన్ డాలర్లు అంటే రూ. 4 లక్షల కోట్లకు పైగా పెరిగింది. ఎలోన్ మస్క్ కంపెనీ టెస్లా షేర్ల గురించి మాట్లాడినట్లయితే, నవంబర్ 4 నుండి 32 శాతానికి పైగా పెరుగుదల ఉంది. ఎలాన్ మస్క్ ఎంత లాభపడ్డాడో కూడా తెలుసుకుందాం.ఎలోన్ మస్క్ సంపదలో పెరుగుదల:

డొనాల్డ్ ట్రంప్ విజయం తర్వాత ఎలాన్ మస్క్ సంపదలో విపరీతమైన పెరుగుదల ఉంది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ డేటా ప్రకారం.. నవంబర్ 5 న, ఎలోన్ మస్క్ నికర విలువ %వి%264 బిలియన్లు. ఇది ప్రస్తుతం 314 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అంటే ఎలాన్ మస్క్ నికర విలువ 50 బిలియన్ డాలర్లు అంటే రూ.4.20 లక్షల కోట్లు పెరిగింది. కాగా, శుక్రవారం ఎలోన్ మస్క్ సంపద 17 బిలియన్ డాలర్లకు పైగా పెరిగింది. ప్రస్తుత సంవత్సరం గురించి మాట్లాడినట్లయితే, ఎలోన్ మస్క్ మొత్తం సంపదలో 84.7 బిలియన్ డాలర్ల పెరుగుదల ఉంది.3 సంవత్సరాల తర్వాత 300 బిలియన్ డాలర్లు దాటింది:

దాదాపు 3 సంవత్సరాల తర్వాత ఎలాన్ మస్క్ సంపద 300 బిలియన్ డాలర్లు దాటింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, నవంబర్ 2021లో ఎలోన్ మస్క్ నికర విలువ %వి%300 బిలియన్లను దాటింది. ఆ సమయంలో ఎలోన్ మస్క్ మొత్తం నికర విలువ 340 బిలియన్ డాలర్లకు చేరుకుంది. వచ్చే వారం ఎలోన్ మస్క్ మొత్తం సంపద 350 బిలియన్ డాలర్లు దాటవచ్చని అంచనా.

టెస్లా షేర్లు పెరిగాయి: ఎలోన్ మస్క్ సంపద పెరగడానికి ప్రధాన కారణం టెస్లా షేర్లు పెరగడమే. నవంబర్ 4 తర్వాత కంపెనీ షేర్లలో గణనీయమైన పెరుగుదల కనిపించింది. డేటా ప్రకారం, నాస్‌డాక్‌లో కంపెనీ షేర్లు %వి%242.84 వద్ద ఉన్నాయి. అప్పటి నుంచి కంపెనీ షేర్లు ఒక్కో షేరుకు 78.38 డాలర్లు పెరిగాయి. ప్రస్తుతం కంపెనీ షేర్లు 321.22 డాలర్లుగా ఉన్నాయి. అయితే, శుక్రవారం కంపెనీ షేర్లు 8 శాతానికి పైగా పెరిగాయి. ట్రేడింగ్ సెషన్‌లో కంపెనీ షేర్లు 52 వారాల్లో రికార్డు స్థాయి %వి%328.71కి చేరుకున్నాయి.

## వరుణ్ చక్రవర్తి ఆగమనం.. మాస్ కమ్ బ్యాక్ అంటే ఇదే..

భారత స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి కెరీర్‌లో పెద్ద మలుపు తిరిగింది. వరుణ్ చక్రవర్తి 2021 సంవత్సరంలో టీమ్ ఇండియాకు అరంగేట్రం చేశాడు. దీని తర్వాత అతను 2021 %ు%20 ప్రపంచ కప్‌లో కూడా భాగమయ్యాడు. కానీ ఈ టోర్నీలో 3 మ్యాచ్‌ల్లో ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. కానీ వరుణ్ చక్రవర్తి ఇటీవల 3 సంవత్సరాల తర్వాత దేశీయ క్రికెట్, %ఔూ%లో నిలకడగా రాణించి భారత జట్టులోకి తిరిగి వచ్చాడు. ఇప్పుడు దక్షిణాఫ్రికాపై తన కెరీర్‌లో అత్యుత్తమ స్పెల్ బౌలింగ్ చేశాడు.దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్‌లో రెండో మ్యాచ్‌లో వరుణ్ చక్రవర్తి అద్భుత ప్రదర్శన చేశాడు. అతను తన 4 ఓవర్ల స్పెల్‌లో 17 పరుగులు మాత్రమే ఇచ్చాడు. 5 వికెట్లను తీశాడు. రీజా హెండ్రిక్స్, ఐడెన్ మార్క్‌రామ్, మార్కో జాన్సన్, హెన్రిచ్ క్లాసెన్, డేవిడ్ మిల్లర్ వంటి పెద్ద బ్యాట్స్‌మెన్‌ల వికెట్లను వరుణ్ చక్రవర్తి పడగొట్టాడు. దీంతో టీ20 మ్యాచ్‌లో 5 లేదా అంతకంటే ఎక్కువ వికెట్లు తీసిన మూడో భారత స్పిన్నర్‌గా నిలిచాడు. ఇంతకు ముందు యుజ్వేంద్ర చాహల్, కుల్దీప్ యాదవ్ ఈ ఘనత సాధించారు. అదే సమయంలో దక్షిణాఫ్రికాపై 5 వికెట్లు తీసిన మూడో భారత బౌలర్‌గా నిలిచాడు.

2021లో శ్రీలంక పర్యటనలో వరుణ్ చక్రవర్తి తన అంతర్జాతీయ టీ20లో అరంగేట్రం చేశాడు. ఆ సంవత్సరం అతను మొత్తం 6 మ్యాచ్‌లు ఆడాడు, కానీ అతను కేవలం 2 వికెట్లు మాత్రమే తీయగలిగాడు. ఆ తర్వాత మూడేళ్లపాటు టీమిండియాలో చోటు దక్కించుకోలేకపోయాడు. అయితే, ఈ సంవత్సరం అతను పునరాగమనం చేయగలిగాడు. ప్రతి మ్యాచ్‌లో జట్టుకు మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనలు ఇస్తున్నాడు. ఈ ఏడాది ఇప్పటి వరకు 5 టీ20 మ్యాచ్‌లు ఆడిన అతను మొత్తం 13 వికెట్లు పడగొట్టాడు. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో కూడా వరుణ్ చక్రవర్తి 3 వికెట్లు పడగొట్టాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..